క్లుప్తంగా

నిత్యాన్నదానానికి విరాళం



నగదు విరాళం ఇస్తున్న దాత

కాణిపాకం: కాణిపాకంలోని శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం నిత్య అన్నదానానికి శనివారం ఓ దాత నగదు విరాళం అందించారు. విజయనగరం జిల్లాకు చెందిన శివప్రసాద్ రూ.ఒక లక్ష నగదును ట్రస్టుకు అందజేశారు. అనంతరం దాత కుటుంబానికి ఆలయ అధికారులు దర్శన భాగ్యం కల్పించారు. దేవస్థానం ఈవో పెంచల కిషోర్ ఉన్నారు.

ఘనంగా పౌర్ణమి వేడుకలు



కాశిలింగేశ్వర స్వామికి మహా అన్నాభిషేకం

గుడిపాల: మండలంలోని 197రామాపురం గ్రామంలో ఉన్న పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి మఠంలో శనివారం పౌర్ణమి పూజలు ఘనంగా నిర్వహించారు. సుప్రభాత సేవతో మేల్కొలిపి కాగడా హారతి ఇచ్చారు. సాయంత్రం ఆలయంలో వెలసిన విగ్రహ మూర్తులందరికీ అభిషేకం చేశారు. గొల్లపల్లి సమీపంలో ఉన్న అత్తిగారిగుట్టలో ఉన్న కాశిలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఉదయం విఘ్నేశ్వర స్వామి పూజలు చేశారు. అభయాంజనేయ స్వామి వారికి మహాభిషేకం, కాశిలింగేశ్వరస్వామికి మహా అన్నాభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం వచ్చిన భక్తులందరికీ అన్నదానం చేశారు. రాత్రి కోలాటం భజన కార్యక్రమాలు అలరించాయి.

షుగర్ వ్యాధిపై నిర్లక్ష్యం తగదు




వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ పూర్ణలత

ఐరాల: షుగర్ వ్యాధిపై నిర్లక్ష్యంగా ఉండరాదని స్థానిక పీహెచ్‌సీ డాక్టర్ పూర్ణలత సూచించారు. మండలంలోని పేయన్నగారిపల్లెలో శనివారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. 104 వాహనంలో డాక్టర్ 70 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో గర్భిణులు, బాలింతలు, వృద్ధులు, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు చేశారు. మధుమేహ వ్యాధిగ్రస్తులు సకాలంలో మందులు వాడకపోతే అనర్థాలు ఎదురవుతాయని వివరించారు. ఎండ తీవ్రతతో పాటు వడగాడ్పులు వీస్తుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో పీహెచ్ఎన్ జీవకళ, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

కూల్.. పూల్









ఎండ వేడిమిని తట్టుకోలేక జనం ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఈ నేపథ్యంలో చల్లదనం కోసం చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరూ స్విమ్మింగ్ పూల్ బాట పడుతున్నారు. బంగారుపాళెం మండలంలోని తిమ్మోజిపల్లె జాతీయ రహదారి సమీపంలో ఓ రైతు తన పొలంలో ఈత కొలను (స్విమ్మింగ్ పూల్) నిర్మించారు. గంటకు పెద్దలకు రూ.70, పిల్లలకు రూ.50 వసూలు చేస్తున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను స్విమింగ్ పూల్‌కు తీసుకువెళ్తున్నారు.

–బంగారుపాళెం

అక్రమ కేసులకు కలం భయపడదు



సీఐ శ్రీధర్‌నాయుడుకు వినతి పత్రం అందిస్తున్న జర్నలిస్టు సంఘం నాయకులు

కాణిపాకం: అక్రమ కేసులకు కలం ఎప్పటికీ భయపడదని ఏపీయూడబ్ల్యూజే నాయకులు స్పష్టం చేశారు. సాక్షి ఎడిటర్‌తోపాటు ఆరుగురు జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలంటూ కాణిపాకం అగరంపల్లి వద్ద శనివారం ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టులు ప్లకార్డులతో నిరసన తెలిపారు. మానవహారంతో జర్నలిస్టుల ఐక్యతను చాటిచెప్పారు. అనంతరం సీఐ శ్రీధర్‌నాయుడును కలిసి వినతి చేశారు. యూనియన్ నాయకులు, పాత్రికేయులు పలువురు మాట్లాడుతూ అధికారాన్ని అడ్డుపెట్టుకుని సాగిస్తున్న అక్రమాలను అక్షర రూపంలో వండిపెడుతున్న సాక్షిపై కూటమి ప్రభుత్వం కత్తిపెట్టిందన్నారు. నిజాలను వెలుగులోకి తెచ్చినందుకు ప్రభుత్వం సాక్షి ఎడిటర్ ధనంజయ్యరెడ్డి, మరో ఆరుగురు జర్నలిస్టులపై పోలీసుల చేత క్రిమినల్ కేసులు పెట్టించడం అత్యంత హేయమైన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయూ డబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు అశోక్ కుమార్, తవణంపల్లె ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు జగన్నాథం, ట్రెజరర్ జీవన్, జర్నలిస్టులు బాలసుందరం, రాజేష్, రమణ, మణి, అనంత్ కుమార్, రాము, రాజశేఖర్, గజేంద్ర, రాజా, మురళి, హరీష్, ఐరాల చిన్న, బుజ్జి, ప్రవీణ్, రాధాకృష్ణ, కిషోర్‌కుమార్, శివకుమార్, రమేష్, గుణ పాల్గొన్నారు.

గర్భిణులు పోషకాహారం భుజించాలి



పౌష్టికాహారంపై మాట్లాడుతున్న సీడీపీఓ నిర్మల

తవణంపల్లె: గర్భవతులు, బాలింతలు, చిన్నారులు పోషక విలువలతో కూడిన ఆహారం తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటామని ఐరాల సీడీపీఓ జి.నిర్మల తెలిపారు. మండలంలోని కారకాంపల్లె, గాజులపల్లె, గోవిందరెడ్డి, తొడతర గ్రామాల్లో శనివారం పోషణ్ పఖ్వాడా కార్యక్రమం నిర్వహించారు. కారకాంపల్లె అంగన్‌వాడీ కేంద్రంలో సీడీపీఓ నిర్మల మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో పెరటి తోటలను పెంచాలని సూచించారు. మండలంలో 38 అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రస్తుతం పోషణవాటిక ద్వారా పెరటి తోటలు పెంచుతున్నట్లు వివరించారు. ఎలాంటి మందులు వాడకుండా ఆర్గానిక్ పద్ధతిలో పెరటి తోటలు పెంచి ఆకుకూరలు, కూరగాయలు అంగన్‌వాడీ కేంద్రాల్లో వండి పిల్లలకు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లావణ్య మాట్లాడుతూ అంగన్‌వాడీలో ఇచ్చే పౌష్టికాహారం విధిగా గర్భవతులు, బాలింతలు, పిల్లలకు పెట్టాలని సూచించారు. వెయ్యి రోజుల సంరక్షణ గురించి వివరించారు. పిల్లలకు ఆరు నెలల తర్వాత అందించే వైవిధ్యమైన పోషకాహారం గురించి వివరించారు. కార్యక్రమంలో టోటల్ హెల్త్ సిబ్బంది, అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

గర్భిణుల ఆరోగ్యంపై జాగ్రత్తలు అవసరం

గర్భవతులు ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక వైద్యాధికారి డాక్టర్ కేశవనారాయణ తెలిపారు. మండలంలోని కారకాంపల్లెలో శనివారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ కేశవనారాయణ 35 మంది రోగులకు పరీక్షించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పీ, ఆశావర్కర్లు, 104 సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధులు ఎండలో తిరగరాదు

ఎండాకాలంలో ఆరుబయట తిరగకుండా వృద్ధులు ఇంటిలోనే సేద తీర్చుకోవాలని డాక్టర్ వినయ్‌కుమార్ తెలిపారు. మండలంలోని చారాలలో శనివారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరచాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సుబ్రమణ్యం రెడ్డి, ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజానికి కృషి



మాట్లాడుతున్న సీడీపీఓ నిర్మల

ఐరాల: ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి అంగన్‌వాడీ కార్యకర్తలు కృషి చేయాలని సీడీపీఓ నిర్మల సూచించారు. మండలంలోని కాణిపాకం, దామరగుంట, వడ్రాంపల్లె అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం పోషణ్ పఖ్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారుల రక్తహీనత, పోషణ లోపాన్ని గుర్తించి వాటిని నివారించేందుకు కార్యకర్తలు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందులో భాగంగా పోషకాలతో కూడిన ఆహార పదార్థాల ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ మంజుల, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

అర్ధగిరిలో పున్నమి వేడుకలు



సుదర్శన హోమంలో ఆలయ ఈఓ హనుమంతురావు

తవణంపల్లె: ప్రముఖ పుణ్యక్షేత్రమైన అర్ధగిరి శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో శనివారం పాంగిని పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామికి అభిషేకం, ప్రత్యేక అలంకరణ పూజలు నిర్వహించి ధూప దీప నైవేద్యం సమర్పించారు. అనంతరం చందనాలంకరణలో స్వామి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు స్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. పౌర్ణమి వేడుకలను తిలకించడానికి విచ్చేసిన భక్తులకు ఉచిత ప్రసాదాలను అందజేశారు.

భక్తిశ్రద్ధలతో సుదర్శన హోమం

ఆలయ ఆవరణలో ఉభయదారులచే భక్తిశ్రద్ధలతో సుదర్శన హోమం నిర్వహించారు. అర్చకులు వేదమంత్రోచ్ఛరణ చేస్తూ సుదర్శన హోమం నిర్వహించారు. పూర్ణాహుతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. హోమంలో ఆలయ ఈఓ హనుమంతురావు పాల్గొన్నారు. రాత్రి ఉత్సవమూర్తికి అభిషేకం పూజలు చేయించి ప్రాకారోత్సవం చేయించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

శిశువుల సంరక్షణపై దృష్టి సారించాలి

గుడిపాల: మహిళలు గర్భం దాల్చిన నాటి నుంచి శిశువుకు రెండేళ్ల వయసు వచ్చే వరకు వారి సంరక్షణపై పూర్తిగా దృష్టి సారించాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ స్వర్ణలత అన్నారు. సీఎం కండ్రిగ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషణ్ పఖ్వాడా నిర్వహించారు. ఆమె గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. అంగన్‌వాడీ టీచర్ చంద్రమ్మ పాల్గొన్నారు.

రంజిత్‌కుమార్ కుటుంబానికి అండగా ఉంటాం



రంజిత్‌కు నివాళులర్పిస్తున్న విజయానందరెడ్డి

గుడిపాల: మాజీ వలంటీర్ రంజిత్ కుటుంబానికి అండగా ఉంటామని వైఎస్సార్ సీపీ చిత్తూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ విజయానందరెడ్డి తెలిపారు. పాపసముద్రం గ్రామానికి చెందిన రంజిత్ కుమార్(32) శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. రంజిత్‌కుమార్ మృతదేహానికి విజయానందరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఆయనతో పాటు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ప్రకాష్, స్థానిక సర్పంచ్ చిట్టిబాబు ఉన్నారు.

ప్రతి ఇంటికీ వైద్యసేవలు



వైద్య సేవలందిస్తున్న డాక్టర్ సంధ్య

గుడిపాల: ప్రతి ఇంటికి సకాలంలో వైద్యసేవలు అందిస్తున్నామని డాక్టర్ సంధ్య అన్నారు. మండలంలోని రామభద్రాపురంలో శనివారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటిలో అవసరమైన వారికి వైద్యసేవలు అందించనున్నట్లు తెలిపారు. హెల్త్ క్లినిక్‌ల ద్వారా మంచం పట్టిన రోగుల ఇంటి వద్దకే వెళ్లి వైద్యం అందిస్తామన్నారు. అనంతరం గర్భిణులు, షుగర్ పేషెంట్లకు వైద్య చికిత్సలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. 66 మంది రోగులకు చికిత్సలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది అనిత, చంద్రశేఖర్, అనురాధ, శివగామి పాల్గొన్నారు.

ఆ చట్టాన్ని రద్దు చేయాలి



నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

చిత్తూరు కార్పొరేషన్: వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని సీపీఐ, ముస్లిం ఐక్యవేదిక నాయకులు సంయుక్తంగా డిమాండ్ చేశారు. గాంధీ విగ్రహం వద్ద శనివారం సీపీఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ కేంద్రంలో మోదీ ప్రభుత్వం నిరంకుశ వైఖరి మానుకోవాలన్నారు. నాయకులు గోపీనాథ్, మణి, చంద్ర, ఆర్ముగంరెడ్డి, షౌకత్‌బాషా, రషీద్, తౌఫిక్, కరీం, ముస్తఫా, మాలిక్, నవాజు, ఆశిష్, దాదాపీర్, ఉమర్ షరీఫ్ పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో ప్రైవేటు కళాశాలల ప్రతిభ

చిత్తూరు కలెక్టరేట్ : ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో చిత్తూరు నగరంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల విద్యార్థులు ప్రతిభ చాటారు. నగరంలోని పలు కళాశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయా కళాశాలల నిర్వాహకులు అభినందించారు.

పీఎస్ఎన్ వివేకానందలో..



నగరంలోని మురుగానపల్లిలో ఉన్న పీఎస్ఎన్ వివేకానంద కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. నిర్వాహకులు సత్యనారాయణశెట్టి, ప్రిన్సిపల్ నాగరాజశెట్టి ప్రతిభా చాటిన విద్యార్థులను అభినందించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 1000 మార్కులకు నిఖిత 990, సాహితి, వాసవి 989, ఐశ్వర్య, లిఖిత 987, బైపీసీలో రక్ష 960 మార్కులు సాధించినట్లు తెలిపారు.

ఆర్‌కే విద్యాలయలో ..



నగరంలోని మిట్టూరులో ఉన్న ఆర్‌కే విద్యాలయ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో గుణశ్రీ 989, ముంతాజ్ మొహిసీన 985, ఎంఈసీలో పవిత్రసాయి 977, బైపీసీలో సుమతల 979, సిద్దిక 969 మార్కులు సాధించారు. ఆ విద్యార్థులను కరస్పాండెంట్ బద్రినారాయణ, ప్రిన్సిపల్ రమేష్‌బాబు అభినందించారు.

విజయంలో..



మిట్టూరులో ఉన్న విజయం కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో గగనసాయి 986, గాయత్రీ 983, బైపీసీలో సుమిత్రా 962, శిరీష 952, ఎంఈసీలో తన్మయి 974, సీఈసీలో జెస్సిన 966 మార్కులు సాధించారని చైర్మన్ తేజోమూర్తి వెల్లడించారు. అనంతరం ఆ విద్యార్థులను అభినందించారు.

విజ్ఞానసుధలో..



నగరంలోని సీఎంటీ రోడ్డులో ఉన్న విజ్ఞానసుధ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో జాహ్నవి 984, సీఈసీలో అనుష్క 932, బైపీసీలో యశ్వంత్ 891 మార్కులు సాధించారు. ఆ విద్యార్థులను చైర్మన్ శ్రీధర్ అభినందించారు.

శ్రీవివేకానందలో ..



మురుగానపల్లిలో ఉన్న శ్రీ వివేకానంద కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో కావ్య 990, భావన 987, చక్రదీప్‌రెడ్డి, స్వాతి 986, బైపీసీలో గాయత్రీ 980, నిర్మల్ కుమార్ 973, సీఈసీలో జాహ్నవి 960, లోమిత 943 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన వారిని కరస్పాండెంట్‌లు భాస్కర్‌నాయుడు, మహేంద్రకుమార్, ప్రిన్సిపల్ రవీంద్ర రెడ్డి అభినందించారు.

శ్రీ చైతన్యలో..



గాంధీరోడ్డులో ఉన్న శ్రీ చైతన్య కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో జాహిద్, నవ్యలక్ష్మి 989, జ్ఞాపిక 988, బైపీసీలో హిమబిందు 989, సము 981 మార్కులు సాధించారు. ఆ విద్యార్థులను ఏజీఎం ప్రసాద్, ప్రిన్సిపల్ శివకుమార్ అభినందించారు.

విద్యావికాస్‌లో..



కొంగారెడ్డిపల్లిలో ఉన్న విద్యావికాస్ కళాశాలలో సీనియర్ ఎంపీసీలో గజశివాని 984, సీఈసీలో సన్యశ్రీ 973 మార్కులు సాధించారు. వీరిని కరస్పాండెంట్ ప్రకాష్‌చంద్రారెడ్డి, ప్రిన్సిపల్ మధుమూర్తి, తదితరులు అభినందించారు.

నారాయణలో..



కొత్తబస్టాండ్ వద్ద ఉన్న నారాయణ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో దుర్గశ్రీ 989, జశ్వంతి, సాకేత్ 978, బైపీసీలో ఆశాజ్యోతి 984 మార్కులు సాధించారని డీజీఎం కొండలరావు, ప్రిన్సిపల్ రమేష్, ఏజీఎం శివకుమార్ తెలిపారు.

విజ్ఞానజ్యోతిలో..



చరణ్‌రెడ్డి

కొంగారెడ్డిపల్లిలో ఉన్న విజ్ఞానజ్యోతి కళాశాలలో ప్రథమ సంవత్సరం ఎంపీసీలో చరణ్‌రెడ్డి 460, రమ్య 350 సీఈసీలో శ్రీహరి 304 , ద్వితీయ సంవత్సరం సీఈసీలో క్రాంతికరన్ 770 మార్కులు సాధించారని కరస్పాండెంట్ జానకిరామరెడ్డి, ప్రిన్సిపల్ నాగరాజన్ లు తెలిపారు.

పీసీఆర్ లో..



నగరంలోని పీసీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం బైపీసీలో నిషా 944, సీఈసీలో సూర్య 908, డిల్లీ ప్రసాద్ 882 మార్కులు సాధించారని ప్రిన్సిపల్ అబ్దుల్ మజీద్ వెల్లడించారు. అనంతరం విద్యార్థులను అభినందించారు.

విజ్ఞాన్ జూనియర్ కళాశాల విద్యార్థుల సత్తా

బంగారుపాళెం: స్థానిక విజ్ఞాన్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షల్లో ప్రతిభ చాటినట్లు కళాశాల డైరెక్టర్ వెంకటాచలపతి శనివారం తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 57 శాతం, ద్వితీయ సంవత్సరంలో 79 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. సెకండ్ ఇయర్ ఎంపీసీలో గాయత్రి 937, బైపీసీలో అనిత 937 మార్కులు సాధించారన్నారు. సీఈసీలో జశ్వత్ 879 మార్కులు సాధించినట్లు చెప్పారు.

బొమ్మసముద్రంలో ప్రభుత్వ కళాశాల హవా



గుడిపాల: మండలంలోని బొమ్మసముద్రం జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 50 మందికి గాను 50 మంది ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ శరత్‌చంద్రశేఖర్ తెలిపారు. మొదటి సంవత్సరం విద్యార్థులు 85శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో దివ్య 940, ఎంఅండ్‌ఏటీ గ్రూపులో రాఘవేంద్ర 889 మార్కులు, సీఈసీలో కోకిల 660 మార్కులు సాధించినట్లు తెలిపారు.

కాణిపాకంలో వంద శాతం ఉత్తీర్ణత



మురహరి, లీనా

ఐరాల: మండలంలోని కాణిపాకం బాలికల జూనియర్ కళాశాలలో 25 మంది పరీక్షలు రాసి 25 మంది ఉత్తీర్ణులయ్యారని ఆ పాఠశాల హెచ్ఎం చంద్రశేఖర్‌నాయుడు తెలిపారు. బైపీసీలో తేజశ్రీ 757, రిషిత 753 మార్కులు, మొదటి సంవత్సరంలో 10 మందికి 5 మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో 90 శాతం, ప్రథమ సంవత్సరం 72 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ రెడ్డి రామరాజు తెలిపారు. ఎంపీసీలో మురహరి 946, బైపీసీలో దీనదయాకర్ 864, సీఈసీలో దుర్గాప్రసాద్ 862 మార్కులు సాధించినట్లు తెలిపారు.